వనామీ రైతుకు వరుణుడి కష్టాలు

- అకాల వర్షాలతో ప్రబలుతున్న వైరస్‌లు
- భారీ పెట్టుబడులతో పెంపకం
- ఆందోళనలో ఆక్వా రైతులు



వైరస్ బారిన పడిన రొయ్యలను గ్రేడింగ్ చేస్తున్న రైతులు



రొయ్యల చెరువులో తిరుగుతున్న ఏరియేటర్లు

భీమవరం అర్బన్: ప్రతి ఏటా ఫిబ్రవరి నుంచి జూన్ వరకు వనామీ రొయ్యల పెంపకానికి వాతావరణం అనుకూలించడంతో రైతులు భారీ పెట్టుబడులతో రొయ్యల సాగు చేస్తున్నారు. ఎప్పుడూ మార్చి రాగానే రైతులు రొయ్యల సీజన్‌గా భావించి భారీ పెట్టుబడులు పెట్టి గంపెడు ఆశలతో రైతులు పెంపకం సాగిస్తున్నారు. అయితే గత రెండు వారాల్లో రెండుసార్లు అకాల వర్షాలు పడి ఆకాశం మేఘావృతమవడంతో వైరస్ విజృంభించి చెరువుల్లో వనామీ పిల్లలను వదిలిన 20 రోజుల్లోనే మృత్యువాత పడుతున్నాయని రైతులు చెబుతున్నారు. మూడు నెలలు రొయ్య పెంపకం చేస్తే పెట్టుబడులు పోను కొంత మిగులు ఉండడంతో రైతులు రొయ్య పెంపకంపై మొగ్గు చూపిస్తున్నారు. భీమవరం మండలంలో దిరుసుమర్రు, గొల్లవానితిప్ప, గూట్లపాడు, కొత్తపూసలమర్రు, అనాకోడేరు, నాగిడిపాలెం, వెంప, తోకతిప్ప, లోసరి, దొంగపిండి, తదితర గ్రామాల్లో సుమారు ఏడు వేల ఎకరాల వరకు వనామీ రొయ్యలను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం రొయ్యలు సీడ్ 45 రోజుల మధ్యలో ఉండటం, వర్షాలు పడటం, పగలు ఉష్ణోగ్రతలు పెరగడం, ఒకేసారి మేఘాలు కమ్ముకోవడం రోజుకో రకంగా వాతావరణంలో మార్పులు రావడం, మరో పక్క వ్యాపారులు రొయ్య ధరలు రోజుకో రకంగా తగ్గించేయడంతో రైతులు సాగులో పెట్టుబడులు తలుచుకొని ఆందోళన చెందుతున్నారు.

వైరస్ దాడికి మృత్యువాత పడుతున్న రొయ్యలు

రాత్రింబవళ్లు ఉష్ణోగ్రతలు స్థిరంగా లేకపోవడంతో చెరువుల్లోని నీటి పరమాణువులైన పీహెచ్, అమ్మోనియా, నైట్రోజన్, ఆక్సిజన్ శాతాల్లో హెచ్చు తగ్గులు ఏర్పడి రొయ్యలకు వైట్ స్పాట్, విబ్రియో, వైట్‌కట్, తదితర వైరస్‌లు వ్యాప్తి చెంది రొయ్యలు మృత్యువాత పడుతున్నాయని రైతులు చెబుతున్నారు. ఈ వైరస్‌ల వలన 30 రోజుల లోపే రొయ్యలు మృత్యువాత పడి తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యతలేని సీడ్‌తో ఇబ్బందులు

నాణ్యత ఉన్న సీడ్‌పై వైరస్‌ల ప్రభావం తక్కువగా ఉంటుంది. కొన్ని రొయ్యపిల్ల ఉత్పత్తి కేంద్రాలు వనామీ పిల్లలు ఉత్పత్తి చేయడంతో రొయ్య పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువై కొద్దిపాటి వాతావరణ మార్పులకే వైరస్ బారిన పడి మృతి చెందుతున్నాయని రైతులు చెబుతున్నారు. నాణ్యమైన సీడ్ ఉత్పత్తి చేస్తే రొయ్యలు పట్టుబడికి వస్తాయి. దీంతో రైతుకు పెట్టుబడు పోను కొంతైనా మిగిలితే మళ్లీ వనామీ రొయ్యల పెంపకం సాగిస్తాడు.

నాణ్యత లేని హేచరీలను నియంత్రించాలి



ఎకరం చెరువులో నాణ్యత లేని సీడ్ వేస్తే రొయ్యలు వైరస్ రావడంతో నెల రోజుల వ్యవధిలోనే రూ.లక్షకు పైగా నష్టం వస్తుంది. ఫీడ్ ధరలు పెరిగి, రొయ్య ధరలు తగ్గుతున్నాయి. మా తీర ప్రాంత గ్రామాల రైతులు రొయ్యల పెంపకంపైనే ఆధారపడుతున్నారు. ఎప్పుడూ నష్టాలే వస్తున్నాయి. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

–తిరుమాని నాగేశ్వరరావు, రొయ్య రైతు, తోకతిప్ప

ఆక్వా రైతులతో కలిసి పోరాటం చేస్తాం



ఇటీవల రొయ్య ధరలు బాగా తగ్గించేశారు. 100 కౌంట్ 270 ఉంటేనే రైతులకు గిట్టుబాటు అవుతుంది. రొయ్య ధరలు పెంచే వరకు రైతులతో కలిసి సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం.

–ఇంజేటి శ్రీనివాసరావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు, వెంప

క్లుప్తంగా

ఇన్‌చార్జి ఎంపీడీవోగా రెడ్డి



ఇన్‌చార్జి ఎంపీడీవో రెడ్డి

ఉండి: మండలానికి ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఈవోపీఆర్డీ సీవీఎస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో ఎస్.రవీంద్ర డీఎల్‌డీఓగా పదోన్నతి లభించడంతో ఉండిలోనే ఈవోపీఆర్డీగా పని చేస్తున్న సీవీఎస్ రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. కొత్త ఎంపీడీవో వచ్చే వరకు ఆయన ఇన్‌చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి, వైస్ ఎంపీపీ దత్తాల సుజాతరాణి, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఉచిత చదరంగం శిక్షణ ప్రారంభం

కాళ్ల: మండలంలోని సీసలి జిల్లా పరిషత్ హైస్కూలులో చదరంగం ఆటపై ఉచిత శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభించారు. చెస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు తోట హరిబాబు మాట్లాడుతూ 16వ తేదీ నుంచి 23వ తేదీ వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తారన్నారు. అనంతరం చదరంగం ఆటపై ఉచిత శిక్షణ మెటీరియల్ విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలి

వీరవాసరం: ప్రజల ఆరోగ్యం పట్ల ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఎంపీపీ వీరవల్లి దుర్గా భవాని కోరారు. వీరవాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆమె ప్రత్యేకంగా సందర్శించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు తక్షణం వైద్య సేవలు అందించి తగు సూచనలు, సలహాలు చేయాలన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండేలాగా చూస్తామన్నారు. పీహెచ్‌సీ వైద్యులు పసుపులేటి నరేష్, గుండా రామకృష్ణ, వీరవల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

డీఎల్‌డీవోగా ఉండి ఎంపీడీవో



ఎంపీడీవో రవీంద్రను సత్కరిస్తున్న ఎంపీపీ శ్రీహరినారాయణరాజు, ప్రజాప్రతినిధులు

ఉండి: ఎంపీడీవో ఎస్.రవీంద్ర డివిజినల్ డెవలప్‌మెంట్ అధికారి (డీఎల్‌డీవో)గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయనకు ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు ఆధ్వర్యంలో జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు రవీంద్రను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు,సర్పంచ్‌లు,అధికారులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

భీమవరం: మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఎలైట్ యాంటీనార్కోటిక్ గ్రూప్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈగల్) క్లబ్ అధికారి డి.రాంబాబు అన్నారు. కేజీఆర్‌ఎల్ ఫార్మసీ కళాశాలలో బుధవారం నిర్వహించిన నార్కోటిక్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా విద్యార్థులు మద్యం, గంజాయి వంటి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి గన్నాబత్తుల వెంకట శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఆరేటి రామకృష్ణ ప్రకాష్, ఫార్మసీ డైరెక్టర్ కవల నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ డి.రాఘవ, వైస్ ప్రిన్సిపల్ కె.నిర్మల, నాక్ ఇన్‌చార్జి జి.ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి అడపా లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్లను రద్దు చేయాలి

భీమవరం: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20వ తేదీన సమ్మె నిర్వహించాలని జాతీయ కార్మిక సంఘాలు నిర్ణయించాయని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె.ఉమామహేశ్వరరావు తెలిపారు. బుధవారం సీఐటీయూ కార్యాలయంలో బి.వాసుదేవరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశంలో జేఎన్‌వీ గోపాలన్, పీవీ ప్రతాప్, కర్రా నాగేశ్వరరావు, జె.శ్రీనివాస్, డి.కళ్యాణి, ఎం.ఆంజనేయులు, అజయ కుమారి, కె జాన్సీలక్ష్మి, హసీనా బేగం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

ఆకివీడు: ఆటో వర్కర్లు, కార్మికుల సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్ని అమలు చేయాలని సీఐటీయూ బుధవారం ఆందోళన వ్యక్తం చేసింది. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతూ ప్రదర్శన నిర్వహించారు.

మండల సమావేశానికి అధికారుల గైర్హాజరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీహరినారాయణరాజు

ఉండి: ఎన్నిసార్లు హెచ్చరించినా ఉండి మండలంలో అధికారుల తీరు మారడం లేదు. ముఖ్యమైన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని అతి తేలిగ్గా తీసుకుని అసిస్టెంట్లను పంపుతున్నారు. ఉండిలో ఈ నిర్లక్ష్య అధికారానికి ప్రజా ప్రతినిధులు తలలు పట్టుకుంటున్నారు. ఎన్నిసార్లు చెప్పినా అధికారుల తీరులో మార్పు రాకపోవడంతో బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు ఆరా తీశారు. బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సమావేశానికి 28 శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉండగా 11 మంది గైర్హాజరవడంతో 17 మంది అధికారులు మాత్రమే పాల్గొన్నారు. ఎక్కువ మంది అధికారులు ఏదో సాకులు చెప్పి సమావేశానికి దూరంగా ఉండి వారి అసిస్టెంట్లను లేదా కింది స్థాయి అధికారులను, సిబ్బందిలో ఎవరో ఒకరిని పంపించి మమా అనిపిస్తున్నారు. ఇంత దారుణంగా ఉన్న అధికారుల తీరుపై ఎంపీపీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవోకు తెలియజేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి, వైస్ ఎంపీపీ సుజాతరాణి, ఎంపీడీవో ఎస్.రవీంద్ర, ఈవోపీఆర్డీ సీవీఎస్ రెడ్డి, పీఆర్‌ఏఈ ఆంజనేయరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం



మాట్లాడుతున్న ఎంపీడీవో రెడ్డియ్య

పాలకోడేరు: మండలంలో స్వయం ఉపాధి సోపానం 2024– 25 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించుటకు లబ్ధిదారుల ఎంపిక కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు ఎంపీడీవో వి.రెడ్డియ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం సాక్షితో మాట్లాడారు. దీనికి సంబంధించి ఐదు రకాల కేటగిరీల వారీగా ప్రభుత్వం రుణాలు అందిస్తున్నట్లు వివరించారు. రూ.2.5 లక్షల నుంచి 2.9 లక్షల వరకు రుణాన్ని ఒక లక్ష సబ్సిడీతో, 5 శాతం వాటా లబ్ధిదారినితో, మిగిలిన మొత్తం బ్యాంకు రుణం అందిస్తున్నట్లు తెలిపారు. రూ.3 లక్షల నుంచి 5 లక్షల వరకు 40 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఇంకా పలు యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాలకు అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా మే 10వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయం, లేదా మీసేవ, ఇంటర్నెట్ సెంటర్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి అభ్యర్థి రెండు సెట్ల దరఖాస్తులు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. ముఖ్యంగా పథకానికి అభ్యర్థి ఆధార్ కార్డు, రేషన్‌కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్హత నకలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, రవాణా పథకాలకు అభ్యర్థి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, అభ్యర్థుల వయస్సు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు.

విద్యా రంగం బలోపేతానికి పోరాటం



ఎమ్మెల్సీ గోపి మూర్తి, జర్నలిస్ట్ సాయిబాబాను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పాలకోడేరు: మండలంలోని శృంగవక్షం గ్రామ పంచాయతీ పరిధిలో గల బంటుమిల్లిలో బుధవారం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఎంఈఓ నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విచ్చేసిన ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి మాట్లాడుతూ శాసనమండలిలో ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడడానికి అవసరమైన పోరాటం చేస్తున్నానని దీనికి ప్రజల సహకారం ముఖ్యంగా తల్లిదండ్రుల మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల పని విధానం, బోధనా పద్ధతుల గురించి ప్రధానోపాధ్యాయులు జీవీవీ రామానుజరావు తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగం సూరిబాబు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తోట కాశీ జగన్నాథం, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీఎస్ విజయరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



ఉండి: తల్లులకు అవగాహన కల్పిస్తున్న సూపర్ వైజర్ సూర్యకుమారి

కాళ్ల: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సీహెచ్ హేమలత, వి.నిర్మల అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ పక్షోత్సవాలు ఈ నెల 8వ తేదీ నుంచి 22 వరకు నిర్వహిస్తున్నామని సూపర్‌వైజర్లు తెలిపారు. మండలంలోని ప్రాత్కాలమెరకలో ఐసీడీఎస్ ఆకివీడు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బుధవారం పోషణ్ పక్వాడ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, పిల్లలు తీసుకోవలసిన పోషకాల గురించి, ఆకుకూరల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భావన, ఎంఎల్‌హెచ్‌పీ రజని, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగతంగా లాగిన్ అవ్వండి

ఉండి: పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ప్రతి లబ్ధిదారు పోషణ్ ట్రాకర్ యాప్‌లో వ్యక్తిగతంగా లాగిన్ అవ్వాలని ఐసీడీఎస్ ఆకివీడు ప్రాజెక్టు సూపర్‌వైజర్ కె.సూర్యకుమారి తెలిపారు. బుధవారం యండగండిలో పోషణ్ పక్వాడపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం ప్రాముఖ్యతపై తల్లులు, గర్భిణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు కుసుమ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపు నిర్వాహకుడి అరెస్టు

భీమవరం అర్బన్: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బుధవారం సీఐ కె.బలరామరాజు తన సిబ్బందితో కొత్తపూసలమర్రులో కొల్లాటి పద్మనాభం బెల్టు షాపు నిర్వహిస్తున్నాడన్న సమాచారంతో దాడి చేశారు. దాడిలో బెల్టుషాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బెల్టుషాపు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడిలో ఎస్సైలు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త కందుకూరి

భీమవరం: గొప్ప సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం అని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పులఖండం కోటేశ్వరరావు అన్నారు. విజ్ఞాన వేదిక, పట్టణ కళాకారుల సంఘం అధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వీరేశలింగం జయంతి, తెలుగు పండితులకు సత్కార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెన్నేటి లక్ష్మీనర్సింహామూర్తి, కలిగొట్ల గోపాలశర్మ, అరసవల్లి సుబ్రమణ్యం, ఎం.సీతారామ్ ప్రసాద్, చాన్‌భాషా, పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కమిటీల ఏర్పాటు

ఆకివీడు: వైఎస్సార్‌సీపీ మండల కమిటీలను పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర కమిటీ బుధవారం ప్రకటించింది. మండల ఉపాధ్యక్షురాలిగా గాలి సామ్రాజ్యం, కొత్తకోట ఆంజనేయులు, జనరల్ సెక్రటరీలుగా భూపతిరాజు నాగ వెంకట కృష్ణంరాజు (బుజ్జి), హనుమంతు మధుసూధనరావు, ఇంటి ప్రేమానందం, తిరుపతి మారేశ్వరి దేవీ, సెక్రటరీలుగా గంగు వీర హనుమ ప్రసాద్, దాసరి వెంకటేష్, చిట్టిబొమ్మ లక్ష్మీనారాయణ, బుంగా భీమయ్య, కురెళ్ల మాణిక్యాలరావు, కార్యవర్గ సభ్యులుగా కోపల్లె పుష్పరాజేశ్వరరావు, మండలంక జాన్ వెస్లీ, మల్లారెడ్డి ఏసు ప్రసాద్ భాను, నంద్యాల కృష్ణ, బొల్లారపు రమేష్, కోనాల కిరణ్ కుమార్, కటికల నాగభూషణం, లోకవరపు వెంకట శ్రీనివాస్, మంచ్యాల సూర్యనారాయణ, బంటుమిల్లి సురేష్‌కుమార్, పసుపులేటి సూర్యానారాయణ, పిల్లి షడ్రక్, సానపాల నాగరాజులను నియమించారు.

నగర పంచాయతీ కమిటీ సభ్యులు వీరే...

ఆకివీడు నగర పంచాతీయ (పట్టణ) కమిటీ ఉపాధ్యక్షులుగా నిమ్మల నాగేశ్వరరావు(నాగు), గేదల అప్పారావు, జనరల్ సెక్రటరీలుగా ఊడిగ శ్రీనివాసరావు, కుంకట్ల దాన సత్యనారాయణ(దానయ్య), బొక్కా శ్రీనివాసరావు, షేక్‌రసూల్ (ఆరీఫ్), సెక్రటరీలుగా ఇంటి వీర వెంకట సత్యనారాయణ, అందే రాజబాబు, కుంచాడ బాబ్జీ, గుర్రం హరినాథ్, గుండుగొల్లు సావిత్రమ్మ, కార్యవర్గ సభ్యులుగా ఉప్పాడ చిన్న రామారావు, షేక్ మహ్మద్ బాబూ, తిప్పా దుర్గా భవానీ, మాద్దా రమేష్‌బాబు, మోటుపల్లి దానేశ్వరరాజు, మజ్జి శ్రావణి, గోబేరు వెంకట రమణ, యూకేఏ.సుబ్బారావు, గాజుపల్లి ఏసురత్నకుమారి, శలా ఫణికుమార్, పెరికేటి గంగరాజు, తీపర్తి గంగాధరరావు, ఎండీ.థాజిద్, సమయమంతుల ఫణికుమార్‌లను నియమించారు.

కాళ్లలో..

కాళ్ల: మండలానికి వైఎస్సార్‌సీపీ కమిటీని నియమించింది. ఉపాధ్యక్షులుగా గంటా ఆనందరావు, మండపాటి రవీంద్ర నియమితులయ్యారు. జనరల్ సెక్రటరీలుగా రేవు వెంకటేశ్వర్లు, సరాబు ముకేష్, పాపోలు సత్యవతి, సెక్రటరీలుగా సాగిరాజు సూర్యనారాయణరాజు, యడ్ల శ్రీనివాసరావు, చింతల ఏసురాజు, కొల్లి వెంకట రామారావు, పడమట త్రినాథ్ సత్యనారాయణరావు నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఈదా నానిబాబు, ఏలేటి వెంకట్రావు, మంతెన లక్ష్మీపతిరాజు, ముదుండి రమేష్‌రాజు, గుత్తికొండ లక్ష్మీ వెంకట కనక ప్రసాద్, గాదెల డేనియల్ జాషువా, దంతులూరి పాండురంగరాజు, సరిపల్లి దుర్గా ప్రసాద్, చిలువూరి శ్రీనివాసరాజు, పోతురాజు జేమ్స్, బోదనపు కనకయ్య, వంటాబత్తిన రాజశేఖర్, చిట్టులూరి కేశవరావు, బొబ్బడి భాస్కరరావు

పాలకోడేరులో..

పాలకోడేరు: మండలానికి వైఎస్సార్‌సీపీ కమిటీని నియమించింది. కమిటీ అధ్యక్షుడిగా చెల్లబోయిన పాపారావు, ఉపాధ్యక్షులుగా చేరూరి రాజా నరేంద్ర వర్మ, దొండపాటి రాజా స్వర్ణలత, జనరల్ సెక్రటరీలుగా తమ్మిశెట్టి సత్యనారాయణ, పెనుమత్స వెంకటరాజు, పాలా శ్రీనివాసరావు నియమితులయ్యారు. సెక్రటరీలుగా ఆరేపల్లి సత్యనారాయణ, అంగరాజు సత్యనారాయణరాజు, కారుమంచి కిశోర్, మన్నే లక్ష్మీదుర్గ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గుంటపల్లి వెంకన్న, పాలకొండ మోహనరావు, గుండు నాగేశ్వరరావు, గంటశాల వరదరాజు, పాలా పార్థసారధి, వేగి రమణ, జుత్తిగ పెద్దిరాజు, జాలే సునీత, బైరెడ్డి దుర్గ, పాలా లక్ష్మి, గాది రమేష్ బాబు, కొండేటి లాజర్ నియమితులయ్యారు.

ఉండిలో..

ఉండి: మండలానికి వైఎస్సార్‌సీపీ కమిటీని నియమించింది. ఉపాధ్యక్షులుగా అంగర రాంబాబు, బొడ్డు నాగన్న, జనరల్ సెక్రటరీలుగా యర్రా వెంకట సుబ్బారావు, బాలం తులసీ రావు, బేతల పుష్పకుమారి నియమితులయ్యారు. సెక్రటరీలుగా జి.భోగేశ్వరరావు, కమ్మిల గణేష్ వర్మ, పెనుమత్స వెంకట సత్య సుబ్బరాజు, తాటిపాటి నాగరాజు, జొన్నల వజ్రం, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చింతలపాటి రఘుపతిరాజు, దేశాల వెంకట రత్నం, మత్తి మధు, గుల్ల అప్పన్న, గోనబోయిన వెంకటేశ్వరరావు, తానేటి రవి, బాతు మోసేస్‌రాజు, బొండాడ వీర్రాజు, జంపా నాగేశ్వరరావు, బలే రాజశేఖర్, మత్తె శ్యాంబాబు, అనిపే నాగేశ్వరరావు, గెడ్డం భాగ్యరాజు, యర్రం రాంబాబు, గొంతే హరీష్, పిల్లా సత్యనారాయణ, వేగేశ్న వేణు నియమితులయ్యారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కరారి జయలక్ష్మి

ఆకివీడు: గ్రామాల్లో తాగునీటి చెరువుల్లో నీటిని పూర్తి స్థాయిలో నింపి వేసవి తాపం లేకుండా చూడాలని ఎంపీపీ కరారి జయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకూడదన్నారు. ఇప్పటికే పలు చెరువుల్లో నీరు నింపిన విషయం తెలిసిందని, మిగిలిన చెరువుల్లో కూడా నింపుకోవాలన్నారు. సమావేశాలకు మండల స్థాయి అధికారులు గైర్హాజరు కావడం సర్వసాధారణమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీఓ సుహాసిని మాట్లాడుతూ సమావేశాలకు అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఆర్అండ్‌బీ జేఈ శ్రీహరి మాట్లాడుతూ పెదకాపవరం, క్రొవ్విడి రహదారుల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. ఎంఈఓ రవీంద్ర మాట్లాడుతూ మండలంలోని పలు ఎంపీపీ స్కూళ్లను జెడ్పీ ఉన్నత పాఠశాలలుగా గుర్తింపు కల్పిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఉపసర్పంచ్ సైదాల సూర్యనారాయణ, సర్పంచ్‌లు గాలి సామ్రాజ్యం, చిగురుపాటి చిట్టిబాబు, ఊసల బేబీ స్నేతు, ఆర్ఐ, ఇతర అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న కార్యదర్శి

పాలకోడేరు: మండలంలోని వేంద్ర గ్రామంలో ఉపాధి హామీ పథకంలో కొండయ్య చెరువు పూడిక పనులు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి కె.కృష్ణమోహన్ మజ్జిగ పంపిణీ చేసి కూలీల దాహార్తిని తీర్చారు. టెక్నికల్ అసిస్టెంట్ డి.ప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉల్లం స్వాతి, ఉపాధి మేట్ మండలంక గ్రేసి, సురేష్‌బాబు, రవికుమార్, నాగార్జునపాల్గొన్నారు.

దేశ ప్రయోజనాలు పట్టని మోదీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం: తాను దేశ భక్తుడినని చెప్పుకొనే ప్రధాని నరేంద్ర మోదీకి మన దేశ ప్రయోజనాలు పట్టడం లేదని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల నుంచి ఆక్వా రంగాన్ని కాపాడాలంటూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో సీపీఎం ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ హాలులో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ముందుగా పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సదస్సుకు సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ అధ్యక్షత వహించగా ఆక్వా రైతు నాయకులు బొల్లెంపల్లి శ్రీనివాసరావు, నక్కా శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరేరామ్, జిల్లా ఉపాధ్యక్షుడు చింతకాయల బాబూరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్‌రాయ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన ఉపాధి కూలీలకు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలి

భీమవరం: మొగల్తూరు మండలంలో ప్రమాదంలో మృతి చెందిన ఉపాధి కూలీలకు ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మొగల్తూరు మండలం నల్లంవారి తోట వద్ద పనిచేస్తున్న ఉపాధి కూలీలపై మినీ వ్యాన్ పడిన దుర్ఘటనలో ఇద్దరు మహిళా కూలీలు అక్కడికక్కడే మృతి చెందడం, మరో నలుగురికి తీవ్ర గాయాలు కావడం చాలా బాధాకరమన్నారు. ఫ్యాక్టరీ ప్రమాదాల్లో రూ.కోటి, ఇతర ప్రమాదాల్లో రూ. 50 లక్షల వరకు పరిహారం ఇప్పించిన ప్రభుత్వం జాతీయ పథకమైన ఉపాధి హామీ పనిలో మరణించిన కూలీలకు నష్టపరిహారం ఎందుకు ఇవ్వరని గోపాలన్ ప్రశ్నించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యంతో పాటు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని గోపాలన్ కోరారు.

పేదల సొంతింటి కల నెరవేర్చాలి

భీమవరం అర్బన్: సొంతిల్లు లేని పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. మండలంలోని తాడేరులోని సచివాలయం వద్ద బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వీఆర్‌వోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చి 11వ నెల గడుస్తున్నా ఆ ఊసేలేదన్నారు. కార్యక్రమంలో ఎం.సీతారామ్ ప్రసాద్, ఛాన్ భాషా, ఇళ్ల స్థలాల అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

రంగనాయకుల సేవలు మరువలేం

వీరవాసరం: అభివృద్ధి ప్రదాత మద్దాల శ్రీరంగనాయకులు 25 వర్ధంతి సందర్భంగా వీరవాసరం తూర్పు చెరువు సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు మాట్లాడుతూ వీరవాసరం పరిసర ప్రాంత పురోభివృద్ధికి నిత్యం కృషి చేసిన మద్దాల శ్రీరంగ నాయకులని ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలుపుకున్నారని గుర్తు చేశారు. ఎంపీడీఓ ఆఫీస్, తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, టీటీడీ కల్యాణ మండపాలకు తన సొంత ఆస్తిని అందజేశారని శ్రీరంగ నాయకులని కీర్తించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూల మాలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరవల్లి దుర్గ భవాని, సర్పంచి చికిలే మంగ తాయారు, ఎంపీడీవో బి అప్పారావు, మాజీ సర్పంచ్ వీరవల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భవిత విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

ఆకివీడు: పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆకివీడు యూపీ స్కూల్‌లో తీవ్ర లోపల పోషణ ఉన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు బుధవారం నిర్వహించడం జరిగింది.తీవ్ర లోపం పోషణ ఉన్న పిల్లల తల్లులకు తగు సూచనలు బీహెచ్‌ఈ వైద్యులుడాక్టర్ రాజశేఖర్ చేశారు. పరిశుభ్రత పుష్కాహారంపై సీడీపీఓ వానీ విజయరత్నం తల్లులకు పలు సూచనలు చేశారు. పౌష్టికార రూపం వల్లే మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు